అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 15 నవంబర్ 2023 పేజీలు : 04

# టిడిపి వస్తే దోపిడి పాలనే..

**- కోవిడ్‌లో కూడా సాయం అందించిన ఘనత సీఎం జగన్‌ది**

**- మరోమారు వైసీపీని ఆదరించండి - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి**

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, నవంబర్ 14 ప్రభాతవార్త**

రాష్ట్రంలో మరోమారు టీడీపీ వస్తే జన్మభూమి కిమటీల పేరిట దోపిడి పాలన వస్తుందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి హెచ్చరించారు. వై నీడ్ ఏపి జగన్ కార్యక్రమంలోభాగంగా నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం పంచాయితీలో స్టాలిన్ నగర్‌లో మళ్లీ జగనే రావాలంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని తొలుత పార్టీ జెండా ఆవిష్కరణ చేపట్టి సచివాలయ పరిధిలో ప్రజలకు నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో అందించిన సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన ఆర్థిక లబ్దిని వివరించే ప్లెక్సీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య భారతదేశంలో ఏ రాష్ట్రంలోనూ ఏ ముఖ్యమంత్రి అందించని విధంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో అవినీతి రహితంగా ప్రజల చెంతకు నేరుగా వారి అకౌంట్లలోనే అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాల నిదులను జమా చేస్తున్న ఘనతను సాధించారన్నారు. టీడీపీ ఐదేళ్ల పాలనలో జన్మభూమి కమిటీల పేరిట వారికి అనుకూలమైన వారిపేరిట సంక్షేమ పథకాలు అందిస్తే నేడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పారదర్శకంగా లబ్దిదారులకు సంక్షేమ పథకాలను అందిస్తున్నారని గత టిడిపి పాలనకు నేటి వైసీపీ పాలనకు తేడా గమనించాలని ప్రజలకు సూచించారు. కోవిడ్ వంటి విపత్తులో కూడా ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని నిలిపి వేయకుండా ప్రజా రంజక పాలన మయుఖ్యమంత్రి అందిస్తుంటే ప్రతిపక్ష పార్టీలు రో జుకొక కుట్ర చేస్తున్నారన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజలంతా వైసీపీ వెంటనే ఉంటారని స్పష్టం చేశారు. సంక్షేమంతోపాటు అభివృద్ధికి కూడా వైసీపీ ప్రభుత్వంలో పెద్ద పీట వేస్తున్నామన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలో నారాయణపురం పంచాయితీ భాగమైనప్పటికీ గత పాలకులు అభివృద్ధిని పూర్తిగా విస్మరిస్తే నాలుగున్నరేళ్ల వైసీపీ పాలనలో రో డ్లు, డ్రైనేజీలు, మౌలిక వసతులు కల్పనకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నామన్నారు. మీకు మేలు చేసిన వైసీపీ ప్రభుత్వానికి మరోమారు అండగా నిలవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీ నివాస్‌రెడ్డి, పార్టీ రూరల్ అధ్యక్షులు హుస్సేన్, వైసీపీ నాయకులు ఉమ్మడి జగన్‌మోహన్ రెడ్డి, మల్లెల వేణుగోపాల్, రామ సుబ్బారెడ్డి, సత్యన్న, ఎంపిటిసిలు స్రుతి, బళ్లారి నాగేంద్ర, హజీవలి, మధన్‌మోహన్‌రెడ్డి, రంగయ్య, లలిత తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు ఆత్మీయ స్వాగతం పలుకుతున్న మహిళలు

# ఈ ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ అధికారులు ఉన్నారా

**- వ్యవసాయ శాఖ మంత్రి ఎవరో కూడా రాష్ట్ర ప్రజలకు తెలియదు - కంది, ఆముదం పంటలు డేంజర్ జోన్‌లో ఉన్నాయి**

**- రామగిరి మండలంలో కంది పంట పరిశీలన - ప్రభుత్వ తీరుపై మాజీ మంత్రి పరిటాల సునీత ఆగ్రహం**

కంది పంటను పరిశీలిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత

**రామగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త**

వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయ శాఖ అధికారులు ఉన్నారో లేదో అర్థం కావడం లేదని మాజీ మంత్రి పరిటాల సునీత ధ్వజమెత్తారు. అసలు రాష్ట్ర ప్రజలకు వ్యవసాయ శాఖ మంత్రి ఎవరో కూడా తెలియదని ఆమె విమర్శించారు. రామగిరి మండలంలో వైరస్, పురుగు సోకి దెబ్బతిన్న కంది పంటను ఆమె పరిశీలించారు. రైతులతో కలిసి కంది, ఆముదం పంటలను పరిశీలించి తెగుళ్లకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. ఇప్పటికే వేరుశనగ, టమోటా వంటి వాణిజ్య పంటలు క ఓ ల్పోయామని ఇప్పుడు తెగుళ్లు, పురుగు సోకడం వల్ల కంది, ఆముదం పంటలు కూడా దెబ్బతింటున్నాయని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు కనీసం సలహాలు ఇవ్వడం లేదన్నారు. ఈ పంటను కాపాడుకునేందుకు పురుగు మందులు పిచికారి చేసిన ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. కనీసం దీని నివారణకు ఏం చేయాలన్నది కూడా చెప్పేవారు లేరని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. రైతుల విషయంలో జగన్ ప్రభుత్వం దారుణమైన నిర్లక్ష్యంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి అన్ని ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప కనీసం పంటల వైపు తొంగి చూసే వారు కూడా లేరని అన్నారు. ఇప్పటికే వేరుశనగ పంట నష్టపోయి రైతులు చాలా కష్టాల్లో ఉన్నారని కనీసం ఉన్న ఆముదం కంది పంటల ద్వారా అయినా గట్టెక్కుదాం అనుకున్న వారికి నిరాశే ఎదురవుతోందని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఎందుకు పొలాల వైపు చూడటం లేదని, దీనిని పర్యవేక్షించే నేతలు ఎవరూ లేరన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా వ్యవసాయ శాఖ మంత్రి పర్యటనలు చేసి రైతుల పొలాలను చూశారా అని నిలదీశారు. వైసీపీ నాయకులకు ఎంతసేపు రియల్ ఎస్టేట్లు, బెదిరింపుల మీద ఉన్న శ్రద్ధ రైతుల మీద లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కంది ఆముదం పంటలకు సోకిన వైరస్, పురుగు నివారణకు చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. రైతులకు తగిన సలహాలు ఇచ్చి వారిని ఆర్థికంగా ఆదుకోవాల్సిన అవసరం ఉందని ఆమె అభిప్రాయ పడ్డారు.

# నేడు వైసిపి బస్సుయాత్ర

**- హాజరుకానున్న మంత్రులు, ముఖ్యనేతలు**

**హిందూపురం, నవంబర్ 14 ప్రభాతవార్త**

ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీల కోసం జగన్ సర్కార్ అమలు చేస్తున్న పథకాలను రాష్ట్ర వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేసేందుకు వైసిపి నిర్వహిస్తున్న సామాజిక సాధికారత బస్సుయాత్ర బుధవారం హిందూపురంలో నిర్వహించనున్నారు. ఇందుకోసం ఆ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపిక, ముఖ్యనేతలు గుడ్డంపల్లి వేణురెడ్డి, చల్లాపల్లి బాబురెడ్డి నేతృత్వంలో అన్ని ఏర్పాట్లు చేశారు. ఉదయం 11.30 గంటలకు పట్టుగూళ్ల మార్కెట్ రోడ్డులోని ఓ ప్రైవేటు సెమినార్ హాల్‌లో జరిగే మేధావుల సదస్సుకు రాయలసీమ రీజినల్ కో ఆర్డినేటర్ విద్యుత్‌శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హాజరవుతారు. ఆ తరువాత మీడియా సమావేశంలో మాట్లాడుతారు. భోజనం తరువాత బస్సుయాత్ర ప్రారంభమై అంబేద్కర్ సర్కిల్ చేరుకుంటుంది. మధ్యాహ్నం 3 గంటలకు భారీ బహిరంగసభలో పార్టీ నేతలు ప్రసంగిస్తారు. మంత్రి పెద్దిరెడ్డితో పాటు ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాష, కార్మికశాఖమంత్రి గుమ్మనూరు జయరాం, స్త్రీ శిశు సంక్షేమశాఖామంత్రి ఉషశ్రీచరణ్, మాజీ మంత్రి అనిల్‌కుమార్‌యాదవ్, కడప ఎంపి సంజీవయ్య, ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతారు. అంబేద్కర్ సర్కిల్‌లో భారీ బహిరంగ సభ దృష్ట్యా పట్టణంలోకి వివిధ ప్రాంతాల నుండి వచ్చే వాహనాలను వేరే మార్గాలకు మళ్లించినట్లు పోలీసులు పత్రికా ప్రకటన విడుదల చేశారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న వేణురెడ్డి, తదితరులు

**ఉరవకొండలో విచ్చలవిడిగా**

# నకిలీ పురుగుల మందుల విక్రయాలు..!

- మిరప పంటలో నల్లి నివారణకు వినియోగించే నకిలీ మందు విక్రయాలు బహిర్గతం
- ఒక దుకాణంలో విక్రయిస్తున్న మందును రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ప్రముఖ కంపెనీ ప్రతినిధులు
- ఎంతో ఖరీదైన మందులను నకిలీలు సృష్టించి రైతులను మోసం చేస్తున్న వ్యాపారులు
- ఉరవకొండ ప్రాంతానికి చెందిన ఒక వ్యక్తి కనుసన్నల్లోనే పెద్దఎత్తున కొనసాగుతున్న నకిలీ దందా

**ఉరవకొండ, నవంబర్ 14 ప్రభాతవార్త**

ఉరవకొండ ప్రాంతంలో నకిలీ పురుగుల మందుల విక్రయాలు జోరుగా కొనసాగుతున్నట్లు రైతులు వాపోతున్నారు. ప్రధానంగా మిరప పంటలో నల్లి తెగులు నివారణకు ఉపయోగించే వేలాది రూపాయలు ధర ఉన్న ప్రముఖ కంపెనీ మందుకు నకిలీలు తయారు చేయగా వాటిని ఉరవకొండ పట్టణంతోపాటు చుట్టుప్రక్కల ప్రాంతంలో విచ్చలవిడిగా విక్రయాలు కొనసాగిస్తున్నట్లు తెలియవచ్చింది. గత వారం రోజుల క్రితం పట్టణంలోని ఒక పురుగుల మందు దుకాణంలో ఒక ప్రముఖ కంపెనీ పేరుతోవున్న నకిలీ మందును సదరు కంపెనీ ప్రతినిధులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు విశ్వసనీయవర్గాల సమాచారం. దీంతో సదరు కంపెనీ ప్రతినిధులు తమ కంపెనీ బ్రాండ్‌కు చెడ్డపేరు వచ్చేలా నకిలీ మందును తయారుచేసి కొనసాగిస్తున్న దందాపై ఆరా తీయగా పట్టణంలోని కొన్ని దుకాణాల్లో వీటి విక్రయాలు యధేచ్ఛగా కొనసాగుతున్నట్లు గుర్తించినట్లు తెలుస్తోంది. దీనిపై చర్యలు తీసుకోవడానికిగాను వారు వ్యవసాయశాఖ విజిలెన్స్ అధికారులను కూడా ఆశ్రయించినట్లు తెలుస్తోంది. అయితే తమ నకిలీ దందా విషయం బయటకు పొక్కకుండా కొందరు వ్యాపారులు జాగ్రత్తపడినట్లు సమాచారం. ఉరవకొండ మండలంలోని ఒక గ్రామానికి చెందిన వ్యక్తే ఉరవకొండ ప్రాంతంలో దుకాణాలకు నకిలీ పురుగుల మందులను సరఫరా చేస్తున్నాడని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. సదరు ప్రముఖ కంపెనీకు చెందిన మిరపలో నల్లి నివారణకు పిచికారి చేసే మందు 35ఎంఎల్ 1,600 రూపాయల నుండి 1,800 రూపాయలు ధర ఉండగా అచ్చం అదేవిధంగా నకిలీ మందును తయారుచేసి అదే ధరకు విక్రయిస్తూ రైతులను మోసం చేస్తున్న కొందరు అక్రమ వ్యాపారులు లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నట్లు తెలియవచ్చింది. ఈ విషయం వ్యవసాయశాఖ అధికారులకు తెలిసినా ఒత్తిడుల కారణంగా వారు సదరు వ్యాపారులపై చర్యలు తీసుకోవడానికి వెనుకడుగు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఒక దుకాణంలో నకిలీ పురుగుల మందుల విక్రయాలు బయటపడినట్లు తెలిసినా అందుకే పట్టించుకోలేదని విమర్శలున్నాయి. అచ్చం ఒరిజినల్ మందు తరహా బాటిల్ మాదిరిగానే తయారు చేసి విక్రయిస్తున్న నకిలీ మందును పంటపై పిచికారి చేసినా ఎలాంటి ఫలితం ఉండకపోవడంతో లక్షలాది రూపాయలు పెట్టుబడులు పెట్టిన రైతులు లబోదిబోమంటున్నట్లు తెలుస్తోంది. అవసరానికని దుకాణాల్లో అప్పులకు మందులు తీసుకుంటామని మమ్మల్ని ఇలా నకిలీ మందులు అంటగట్టి మోసం చేస్తారని ఊహించలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నకిలీ పురుగుల మందుల భారీ దందా మూలాలు ఎక్కడున్నాయి..ఇక్కడికి ఎవరు సరఫరా చేస్తున్నారన్న విషయమై సమగ్ర విచారణ చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని నకిలీల బారినపడి తాము నష్టపోకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

**తామే ఒక దుకాణంలో నకిలీ పురుగుల మందును గుర్తించాం:**

పట్టణంలోని ఒక ఫెర్టిలైజర్స్ దుకాణంలో నాలుగు రోజుల క్రితం వరి పంటపై పిచికారి చేసే నకిలీ పురుగుల మందు ఒక కేసును గుర్తించడం జరిగిందని మండల వ్యవసాయాధికారి జి.శుభకర్ తెలిపారు. సదరు ఫెర్టిలైజర్ షాపులో పట్టుబడిన పురుగుల మందు కోర్టు పరిధిలో కస్టడీకు పంపించడం జరిగిందన్నారు. సదరు దుకాణం లైసెన్సు రద్దుకు సిఫార్సు చేయడం జరిగిందని ఆయన వివరించారు. అయితే మిరప పంటలో నల్లి నివారణ నకిలీ మందు పట్టుబడిన విషయమై తనకు ఎలాంటి సమాచారం లేదన్నారు.

# పేదలకు వరం ఎన్‌టిఆర్ ఆరోగ్యరథం

**- 15 నెలలుగా వైద్యసేవలకు రూ.2.50 కోట్లు వ్యయం - బాలయ్య సేవా నిరతికి నీరా"జనం"**

వైద్య వాహనం వద్ద చికిత్సలు తీసుకున్న రోగులు

వైద్య సిబ్బంది చికిత్సలిస్తున్న సిబ్బంది

**హిందూపురం, నవంబర్ 14 ప్రభాతవార్త**

తాను ఎక్కడ ఎంత బిజీగా వున్న నిరంతరం హిం దూపురం నియోజక వర్గం ప్రజల శ్రేయస్సు కోసం స్థాని క ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తపిస్తూ ప్రతి రోజు ఉచిత వైద్యసేవలు అందించడంపై జనం నీరా జనం పలుకుతున్నారు. ఒక ఊరు, ఒక రాష్ట్రం, ఒక దేశం, బాగుండాలంటే విద్య, వైద్య రంగాలు పటిష్టంగా వుం డాలి. ఇదే లక్ష్యాన్ని నెరవేర్చేందుకు హెరిటేజ్ సంస్థ ద్వారా విద్యాలయాలకు ఆధునిక కంప్యూటర్‌లు మొద లగు పరి కరాలు వితరణ, ఎన్‌టిఆర్ ఆరోగ్య రథం పేరుతో మారు మూల పల్లె పల్లెల్లో వార్డుల్లో వైద్యం ఉచితంగా అందివ్వడం ద్వారా ఎమ్మెల్యే బాలకృష్ణ చేస్తున్న కృషి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచింది. గత ఏడాది ఆగస్టు 17న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో హిందూపురంతో పాటు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజక వర్గంలో బృహత్‌సేవ కార్యక్రమం ఎన్‌టిఆర్ ఆరోగ్య రథం ప్రారంభించారు. హిందూ పురంలో బాలయ్య సతీమణి నందమూరి వసుంధ రదేవి లాంచనంగా ప్రార ంభించారు. స్థానిక ఎమ్మెల్యేగా వున్న బాలయ్య వృత్తి ప్రవృత్తి రెం డింటికి న్యాయం చేయాలన్న సదుద్దేశ్యంతో తన సొంత నిధులతో హిందూ పురం నియోజకవర్గం ప్రజల కోసం ఎన్‌టిఆర్ ఆరోగ్య రథం పేరుతో సంచార బస్సు వైద్యశాలను నెలకొల్పారు. ప్రారంభించిన నాటి నుండి ఇప్పటి ద్వారా ప్రతి రోజు ఏదో ఒక గ్రామం లేదా పట్టణంలోని వార్డుకు ఎన్‌టిఆర్ ఆరోగ్య రథం వెళ్లి స్థానిక ప్రజలకు ఆధునిక వైద్య చికిత్సలు, నాణ్యత కలిగిన మెడిసిన్‌ను అందచేస్తుండడంపై ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. ఈ సంచార వాహనంలో క్వాలిఫైడ్ డాక్టర్, నర్స్, ఫార్మసిస్టు, చికిత్సలు అంది స్తున్నారు. రోగుల వివరాలను కంప్యూటర్‌లో నమోదు చేయడం కోసం డేటా ఎంట్రీ ఆపరేటర్ వున్నారు. ప్రతి రోజు ఒపి ద్వారా 90 నుండి 120 మంది రోగులకు ఉచిత వైద్యచికిత్సలు అందడం అభినందనీయం. బిపి, షుగర్, జ్వరం, దగ్గు, గుండె సంబంధిత వ్యాధులు మొదలకు వాటికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. వైద్య శాలగా వున్న బస్సులోనే ఏర్పాటు చేసిన ఆధునిక ల్యా బ్‌లో రక్త పరీక్షలు నిర్వహించి అక్కడికక్కడే వైద్యం ఇస్తుండడం అరుదైన విశే షంగా చెప్పవచ్చు. గుండె పరీక్షల నిర్వహణ కోసం ఈసిజి మిషన్‌ను కూడా ఏర్పాటు చేయడం గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు ఎంతో వైద్య లబ్ది చేకూరుస్తోంది. వైద్యపరీక్షల అనంతరం రోగులకు ఉచితంగా ఇంజక్షన్లు, మాత్రలు ఇవ్వడం బలానికి టానిక్‌లు కూడా పంపిణీ చేస్తున్నారు. ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్దేశించిన ప్రాంతంలో ఎన్‌టిఆర్ రథం వుం టుంది. వైద్య విధులు నిర్వహించే ఉద్యోగులకు ప్రతి నెల 1.80 లక్షలను ఖర్చు చేస్తున్నారు. వైద్యపరీక్షల తరువాత ప్రతి రోజు దాదాపు 50 వేలకు పైగా విలువైన నా ణ్యత కలిగిన మెడిసిన్ ఉచితంగా అందచేస్తున్నా రు. కాగా వైద్య ఉద్యోగుల జీతాలు, మెడిసిన్‌కు ఇప్పటి ద్వారా దాదాపు 2.50 కోట్ల రూపాయలు ఖర్చు అయినట్లు అంచనా. నియోజక వర్గంలోని 178 గ్రామాలు, పట్టణంలోని 38వార్డులకు 15 నెలల్లో రెండు మార్లు వైద్యసేవలు పూర్తి చేసి మూడవ విడతగా ప్రస్తుతం సంచార వైద్యసే వలు ఇస్తున్నారు. అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే నివాసం వద్దకు కూడా ఉదయం, సాయంత్రం వేళల్లో డాక్టర్ వున్న గంట సమయంలో రోగులు వచ్చి ఉచితంగా మందులను పొందుతున్నారు. ప్రజల హృదయాల్లో నిలిచి పోయేలా బాలయ్య చేస్తున్న విశేష కృషిని రాజకీయ విమర్శకులు సైతం అభినందిస్తుండడం విశేషం.

# సత్యసాయి జయంతి వేడుకలకు గవర్నర్‌ను ఆహ్వానించిన ట్రస్ట్ సభ్యులు

గవర్నర్‌ను ఆహ్వానిస్తున్న ఆర్.జె.రత్నాకర్, ట్రస్ట్ సభ్యులు

**పుట్టపర్తి, నవంబర్ 14, ప్రభాతవార్త**

భగవాన్‌సత్యసాయి బాబా 98వ జయంతి వేడుకలకు రాష్ట్ర గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌ను శ్రీసత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, ప్రతినిధులు ఆహ్వానించారు. మంగళవారం విజయవాడలో రాజ్‌భవన్ నందు గవర్నర్‌ను కలసి ఈ మేరకు ఆహ్వానించారు. మంగళవారం విజయవాడలోని రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలసి ఈ మేరకు ఆహ్వానించారు. సత్యసాయి 98వ జయంతి వేడుకలు ఈ నెల 23న జరగనున్నాయన్నారు. 22న 42వ సత్యసాయి యూనివర్శిటీ స్నాతకోత్సవం జరుగుతుందన్నారు. స్నాతకోత్సవంలో పాల్గొనడంతో పాటు 23వ తేదిన బాబావారి జయంతి వేడుకల్లో పాల్గొనాలని వారు ఆహ్వానించారు. ఇందుక గవర్నర్ సానుకూలంగా స్పందిస్తూ వేడుకలకు తప్పకుండా హాజరవుతానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. గత నెలలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ఆహ్వానించిన సంగతి తెలిసిందే. కరోనా కారనంగా గత మూడేళ్ళుగా ఈ వేడుకలకు దూరంగా ఉన్న నేపథ్యంలో, ఈ యేడాది 98వ జయంతి వేడుకలు పెద్దఎత్తు జరిగే అవకాశాలు ఉన్నట్లు ట్రస్ట్ వర్గాలు తెలియజేశాయి. గవర్నర్‌ను ఆహ్వానించిన వారిలో ట్రస్ట్ ప్రతినిధులు నాగనంద్, చలం, లక్ష్మణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుస్టేషన్‌ను తనిఖీచేసిన జిల్లా ఎస్‌పి

-పెండింగ్ కేసులపై దృష్టి సారించాలి

రికార్డులను పరిశీలిస్తున్న ఎస్‌పి మాధవరెడ్డి

చిలమత్తూరు, నవంబర్ 14 ప్రభాతవార్త

చిలమత్తూరు పోలీసుస్టేషన్‌ను మంగళవారం జిల్లా ఎస్‌పి మాధవరెడ్డి తనిఖీ చేశారు. పోలీసులు పనితీరు మెరుగుపరుచుకుని అక్రమాలకు చెక్ పెట్టాలని ఆయన పోలీసులను ఆదేశించారు. ఇందులో భాగంగా స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసుల దృష్టి సారించాలన్నారు. అక్రమ మద్యంపై ఉక్కుపాదం మోపాలన్నారు. స్పందన అర్జీలను సత్వరమే పరిష్కచించాలన్నారు. అనంతరం పోలీసుల పనితీరుపై ఆరా తీశారు. అదేవిధంగా స్టేషన్‌లోని లాకప్ గదులు, రిసెప్షన్ కౌంటర్, రికార్డులను పరిశీలించారు. గ్రామాల్లో మహిళ పోలీసులు ప్రజలతో మమేకమై సమస్యలపై దృష్టి సారించి ప్రధాన సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. పోలీసులకు సమాచారం ఇచ్చే విధంగా విధులు నిర్వహించాలని ఎస్‌పి సూచించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి కన్నట్టన్, సిఐలు రియాజ్‌అహ్మద్, వేణుగోపాల్, సిసి రాఘవేంద్ర, ఎస్‌ఐలు గంగాధర్, కళావతి, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విజ్ఞాన బాండాగారాలు

సోమందేపల్లి, నవంబర్ 14 ప్రభాతవార్త

గ్రంథాలయ వారోత్సవంలో ప్రారంభంలో నెహ్రూ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

56వ గ్రంథాలయ వారోత్సవాల నెహ్రూ జయంతి సందర్భంగా గ్రంథాలయ భవనంలో గ్రంథాలయ అధికారి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లల దినోత్సవాన్ని కూడా నిర్వహిస్తూ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయన దేశానికి చేసిన సేవలు కొనియాడారు. గ్రంథాలయాల వల్ల పిల్లల మేధో శక్తి పె రుగుతుందని ప్రతి ఒక్క విద్యార్థి గ్రంథాలయాలను సందర్శించి విజ్ఞానాన్ని పెంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కె.మహబూబ్‌బాషా, ఎలిమెంటరీ స్కూల్ హెచ్‌ఎం లక్ష్మిభాయి, ఉర్దు స్కూల్ హెచ్‌ఎం తాబూసా బేగం, విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన గ్రంథాలయ వారోత్సవాలు

చిలమత్తూరు, నవంబర్ 14 ప్రభాతవార్త

ర్యాలీ చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని గ్రంథాలయంలో మంగళవారం 56వ జాతీయ గ్రంథాలయ వార్సోవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి మల్లికార్జున ఆధ్వర్యంలో గ్రంథాలయం నుండి ర్యాలీగా అంబేద్కర్ సర్కిల్, మెయిన్‌రోడ్డు మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా పొట్టిశ్రీరాములు జిల్లా పరిషత్ హైస్కూల్ హెచ్‌ఎం ఎల్.వివేకానందమూర్తి, తెలుగు పండిట్ రత్నయ్య, పిడి రమణమూర్తి నాయక్‌లు హాజరయ్యారు. ముందుగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతిప్రజ్వలన చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం వివేకానందమూర్తి మాట్లాడుతూ గ్రంథ పఠనం ద్వారా వ్యక్తితంగా గ్రంథ రచనలు చేయడానికి ఎంతో దోహపడతాయన్నారు. ఉపాధ్యాయులు రమణమూర్తినాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పాఠ్య పుస్తకాలతో పాటు అన్ని రకాల పుస్తకాలు, పత్రికలు చదవడం వల్ల అనేక ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. అనంతరం జాతీయ గీతంతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి మల్లికార్జున, శివ, గంగాధర్, విద్యార్థులు, గ్రంథ పాఠకులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

లేపాక్షి, నవంబర్ 14 ప్రభాతవార్త

గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభిస్తున్న దృశ్యం

లేపాక్షి మండల కేంద్రంలోని గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గ్రంథాలయ శాఖ అధికారి జయసింహరాజు ఆధ్వర్యంలో మంగళవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా భారత మాజీ ప్రధాని నెహ్రూ 134వ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లేపాక్షి సర్పంచు ఆదినారాయణ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన గని అన్నారు. గ్రంథాలయాలను విద్యార్థులు, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్ యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రకాష్, విద్యార్థినీ, విద్యార్థులు, పాఠకులు పాల్గొన్నారు.

## అన్నదానానికి బియ్యం ప్యాకెట్లు వితరణ

లేపాక్షి, నవంబర్ 14 ప్రభాతవార్త

బియ్యం ప్యాకెట్లు అందచేస్తున్న దృశ్యం

లేపాక్షిలోని ఉచిత అన్నదాన భవనంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి హిందూపురం పట్టణానికి చెందిన అడ్వకేట్ వన్నూరప్ప, కొడిగెనహల్లి పంచాయతీ ఎంపిటిసి బిందనగర్ మారుతిరెడ్డిలు 5 బస్తాల బియ్యం కొనుగోలు చేసేందుకు 7500 రూపాయలను మండల ఉపాధ్యక్షులు అంజనరెడ్డికి అందచేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ లేపాక్షిలో ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించడం హర్షదాయకమన్నారు. సుదూర ప్రాంతాల నుండి సందర్శనార్థం వచ్చే ప్రయాణీకుల ఆకలి తీర్చేందుకు అన్నదాన కమిటీ సభ్యులు చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఉచత అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందచేయాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

పెనుకొండ, నవంబర్ 14 ప్రభాతవార్త

నెహ్రూ జయంతి సందర్భంగా పెనుకొండ శాఖ గ్రంథాలయంలో 56 గ్రంథాలయ వారోత్సవాలు, బాలల దినోత్సవం మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రంథాలయాధికారి మహబూబ్ బాషా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి దేశానికి చేసిన సేవలు కొనియాడారు. పిల్లతో గ్రంథాలయ ప్రతిజ్ఞ చేయించారు. రిటైర్డ్ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు షమివుల్లా విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు గ్రంథాలయ పాఠకులు ప్రజలు పాల్గొన్నారు.

బాలల దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

## పోలీసుల పనితీరు మెరుగుపడాలి

-హిందూపురం డిఎస్‌పి కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్‌పి

హిందూపురం టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త

స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న ఎస్‌పి

పోలీసుల పనితీరు మెరుగువర్చుకోవాలని అదే విధంగా అక్రమాలకు చెక్ పెట్టేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సత్యసాయి జిల్లా ఎస్‌పి మాధవరెడ్డి అన్నారు. మంగళవారం హిందూపురం డిఎస్‌పి కార్యాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. డిఎస్‌పి కార్యాలయంలో డివిజన్ పరిధిలోని పోలీసుల పనితీరు అధికారుల పెండింగ్ కేసులపై ఎస్‌పి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ స్పందన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని, ప్రతి పోలీసుస్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. క్రమం తప్పకుండా రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ ఇవ్వాలని సూచించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రహదారులపై బ్లాక్ స్పాట్‌లను గుర్తించి ఆయా ప్రదేశాల్లో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బహిరంగప్రదేశంలో డివిజన్ పరిధిలో పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో అక్రమ మద్యం, గంజాయి, నాటుసారా తయారీ స్థావరాలపై పోలీసు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో బృందాలతో మెరుపు దాడులు చేసి నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ కార్ యక్రమంలో డిఎస్‌పి కన్నట్టన్, సిఐలు రియాజ్‌అహ్మద్, వేణుగోపాల్, రాఘవేంద్ర, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

బాలల దినోత్సవ దృశ్యం

అమరాపురం,నవంబర్ 14,ప్రభాతవార్త

మండల పరిధిలో హేమవతి గ్రామంలో ఉన్న శ్రీ సత్య సాయి విద్యానికేతన్ పాఠశాల యందు నెహ్రూ జయంతి వేడుకల సందర్భంగా బాలల దినోత్సవాన్ని మంగళవారం పాఠశాల కరస్పాండెంట్ మహాలింగప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విశ్వేశర,చిత్తప్ప అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, ఎంపిపి ఈరన్న,వైస్‌ఎంపిపి కృష్ణమూర్తి,జేసిఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ తిప్పేస్వామి,మంజుల చిత్తప్ప,సచివాలయ కన్వీనర్ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు. వివిధ ఆట పోటీలలో విజేతలుగా నిలచిన విద్యార్థులకు విచ్చేసిన ప్రముఖులతో పాటు కరస్పాండెంట్ మాలింగప్ప, ప్రధానోపాధ్యాయుడు విశ్వేశ్వర ఆధ్వర్యంలో పంపిణి చేశారు. బాలల దినోత్సవం సందర్భంగా విచ్చేసిన విద్యార్థులు, తల్లిదండ్రులకు సచివాలయ కన్వీనర్ గొల్ల మారనపల్లి రంగనాథ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం పాఠశాల ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం

అమరాపురం,నవంబర్ 14,ప్రభాతవార్త

పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయంలో నేటి నుండి ప్రారంభమయ్యే గ్రంథాలయ వారోత్సవాతకు సంబంధించిన పోస్టర్లను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘు,లైబ్రరియన్ ఇబ్రహీం ఆధ్వర్యంలో విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రిష్టియన్ మైనార్టీ డైరెక్టర్ సుందర్ రాజు కిషోర్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.ప్రారంభం రోజు నెహ్రూ జయంతి వేడుకల సందర్భంగా బాలల దినోత్సవాన్ని పురస్కరించుకోని నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా అందే సౌకర్యాలను లైబ్రరియన్ వివరించారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రెషర్స్ డే

ధర్మవరం,నవంబర్ 14,ప్రభాతవార్త

బహుమతులు అందిస్తున్న దృశ్యం

స్థానిక రేగాటిపల్లి రోడ్డు నందు గల శ్రీ వివేకానంద డీగ్రీ కళాశాల నందు మొదటి సంవత్సరపు విద్యార్థులకు స్వాగత వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రిజ్వన్ బాషా మాట్లాడుతూ క్రమ శిక్షణకు,బాధ్యత కలిగిన చదువుకు వివేకానంద కళాశాల ఎల్లప్పుడూ ముందుంటుందని,అలాగే చదువులో ఆటపాటలు కూడా భాగమేనని తెలిపారు.ఈ సందర్భంగా క్రీడా పోటీల నందు ప్రతిభ కనబరిచిన వారిని ఆయన అభినందించారు. తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ పుట్టిన రోజు నాడు జాతీయ బాలల దినోత్సవ వేడుకలు నిర్వహిస్తారని,ఆయనకు పిల్లలపై ఉన్న అనుభంధాన్ని గుర్తు చేస్తూ నేటి బాలలే రేపటి పౌరులు ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రమణ,ఏఓ కరిముల్లా, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా క్రీడా పోటీల నందు ప్రతిభ కనబరిచిన వారిని ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఏఓ కరిముల్లా,ఆధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## కంటి చూపుపట్ల జాగ్రత్తలు తీసుకోవాలి

ధర్మవరం,నవంబర్ 14,ప్రభాతవార్త

వివరిస్తూన్న డాక్టర్ దృశ్యం

కంటి చూపు పట్ల అందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కంటి వైద్య నిపుణులు, రిటైర్డ్ జిల్లా అందత్వ నివారణ అధికారి డాక్టర్ ఎస్.నరసింహులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎస్‌బిఐ కాలనీలో గల మధు కంటి వైద్య శాలలో వారు ప్రపంచ చక్కర వ్యాధి వారోత్సవాలను నిర్వహించారు.తొలుత బాలల దినోత్సవం,చాచా నెహ్రూ జయంతి శుభాకాంక్షలో తెలిపారు.అనంతరం ల్యాప్టాప్ ద్వారా చక్కర వ్యాది గ్రస్తులకు కంటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వాటి పట్ల నివారణ చర్యలు రెటినా పరీక్షల యేక్క వివరాలను వారు తెలియజేశారు.

## ఈ నెల 27 నుండి కులగణన

పుట్టపర్తి, నవంబర్ 14, ప్రభాతవార్త

జిల్లాలో ఈ నెల 27వ తేది నుండి డిసెంబర్ 10వ తేదివరకు కులగణన కార్యక్రమం ఉంటుందని జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ తెలియజేశారు. ఈ మేరకు మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు వీడియో కాన్ఫరెన్స్ హాలులో కులగణన, వికసిత్ బారత్ పలు అంశాలపై విజయవాడ నుండి వాణిజ్యపన్ను మరియు ప్రణాళిక విభాగం ప్రిన్సిపుల్ సెక్రెటరీ గిరిజ శంకర్, సాంఘిక సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు నిర్వహించి వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన పాల్గొన్నారు. అనంతరం సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, ఈ కులగణనలో తహశీల్దార్లు, మండల స్థాయినోడల్ అధికారులు ఉంటారని, వాలంటీర్లను ఈ కార్ యక్రమం గురించి ఇంటింటికి తెలిజెప్పేందుకు మాత్రమే వినియోగించుకోవాలని సూచించారు.ఇందులో వివిద అంశాలను సేకరించి ప్రత్యేకంగా తయారుచేసిన మెబైల్ యాప్ నందు పొందుపరచాలని ఆదేశించారు.

## చక్కర వ్యాధిని నిర్లక్ష్యంచేస్తే శరీరభాగాలు పాడయ్యే ప్రమాదం

-విశ్రాంత జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ నరసింహులు

కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న డాక్టర్ నరసింహులు

ధర్మవరం టౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త

ప్రపంచ వ్యాప్తంగా చక్కెరవ్యాధి విస్తృతంగా వేగంగా వ్యాపించి ప్రమాద స్థాయికి చేరుతోందని విశ్రాంత జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ నంసింహులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రపంచ చక్కెర వ్యాధి వారోత్సవాల సందర్భంగా స్థానిక మధు కంటి ఆసుపత్రిలో మంగళవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చక్కెరవ్యాధి లక్షణాలు, రెటీనా పరీక్షల వివరాలతో పాటు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. చక్కెర వ్యాధిని నిర్లక్ష్యంచేస్తే శరీర భాగాలు పాడయ్యే ప్రమాదం ఉందని, ముఖ్యంగా కంటిచూపు కోల్పోవడంలో ఈ వ్యాధి అధిక ప్రభావం చూపుతుందని ఆయన తెలిపారు. కంటి రెటీనా పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఈ నెల 14 నుండి 20వరకూ నిర్వహిస్తున్న చక్కెర వ్యాధి వారోత్సవాల సందర్భంగా చక్కెర వ్యాధిగ్రస్తులకు ఉచితంగా కంటిపరీక్షలు నిర్వహిస్తామని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పలువురు చక్కెర వ్యాధిగ్రస్తులకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చక్కెర వ్యాధిపై అవగాహన కరపత్రాలను ఆవిష్కరించారు. బాలలదినోత్సవం సందర్భంగా ఆయన పిల్లలకు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రతి కుటుంబం సంక్షేమ పథకాలు అందుకోవాలన్నదే టీడీపీ లక్ష్యం

బాబుషూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

రామగిరి, నవంబర్ 14 ప్రభాతవార్త

ప్రతి కుటుంబం సూపర్‌సిక్స్ పథకాలు అందుకోవాలన్నదే టీడీపీ లక్ష్యమని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక టీడీపీ నాయకులతో కలిసి బాబుషూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రతి కుటుంబానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం పథకం కింద రూ.15000, ప్రతి మహిళకు నెలకు 1500 తదితర పథకాలు టీడీపీ అధికారంలోకి వస్తే అందించడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ ఆలోచించుకుని చంద్రన్నను సీఎం చేయడానకిఇ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ సుధాకర్, ప్రధాన కార్యదర్శి మారుతీ ప్రసాద్, సీనియర్ నాయకులు రామ్మూర్తినాయుడు, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటేష్, తెలుగు యువత శ్రీధర్‌నాయుడు, రామాంజినేయులు, బెస్త మల్లికార్జున, వడ్డి సుబ్బు, బడిగ నాగభూషణ, చెన్నయ్య, చిత్తరంజన్, వడ్డి అంజి, నాగరాజు, ద్రోణాద్రి, బడగొర్ల నాగరాజు, మాధన్న పాల్గొన్నారు.

## ప్రాజెక్టుపై శ్రద్ధ ఉంచి సమస్య పరిష్కరించాలి

గుమ్మఘట్ట, నవంబర్ 14 ప్రభాతవార్త

బైరవాని తిప్ప ప్రాజెక్టు వద్ద నాయకులు

ప్రాజెక్టుపై శ్రద్ధ ఉంచి సమస్యను పరిష్కరించాలని కళ్యాణదుర్గం డివిజన్ కార్యదర్శి ఎస్‌వి ఆంజినేయులు తెలియజేశారు. రాయదుర్గం-కళ్యాణదుర్గం మధ్య గల బైరవాని తిప్ప ప్రాజెక్టుకు చిన్న రంధ్రం పడిందని దానిని రైతులు మ ట్టి వేసి పూడ్చడం జరిగిందని కావున అధికారులు వెంటనే చర్యలు తీసుకుని దానిని పూడ్చే ప్రక్రియను ప్రారంభించాలన్నారు.

## మరోసారి జగన్ ఎందుకు ముఖ్యమంత్రి కావాలంటే..

తాడిమర్రి, నవంబర్ 14 ప్రభాతవార్త

బ్రౌచర్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

ఆంధ్ర రాష్ట్రంలోని ప్రజలందరూ మరోసారి జగన్‌నే ముఖ్యమంత్రి కావాలంటే అనే అంశంపై సచివాలయం వద్ద సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిఎంఎస్ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిపి పాటిల్ భువనేశ్వర్ రెడ్డిలు మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలు చేపట్టి ప్రజా రంజకంగా పరిపాలన చేస్తున్నారన్నారు. మరోసారి జగనే ముఖ్యమంత్రిని చేయడం ద్వారా సంక్షేమ పథకాలన్నింటినీ నిరవదికంగా మరో ఐదేళ్లపాటు అందేలా చేయడానికి అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు నాగరాజు, ఎంపిడిఓ విజయలక్ష్మి సింగిల్ విండో చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, మండల వైకాపా కన్వీనర్ రామాంజినేయులు, సచివాలయ కన్వీనర్లు సాయినాథ రెడ్డి, కాంట్రాక్టర్ అశ్వర్థ, సర్పంచు పెద్ద ఓబులేసు, వైస్ ఎంపిపితోపాటు పలువురు వైకాపా నాయకులు, పలు గ్రామల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం సచివాలయం నుంచి తాడిమర్రి గ్రామంలోని పంచాయితీ కార్యాలయం వద్దగల జెండా ఎగురవేశారు. అనంతరం ప్రజల వద్దకు వెళ్లి వైకాపా ప్రగతిని వివరిస్తూ బ్రౌచర్లను వారికి అందజేశారు.

## మొక్కల పంపిణీ చేసిన దేశం నాయకులు

మొక్కలను పంపిణీ చేస్తున్న దృశ్యం

తాడిమర్రి, నవంబర్ 14 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో దేశం నాయకులు గ్రామల్లో విరివిగా మొక్కలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. మంగళవారం మండలంలోని తాడిమర్రి, చిల్లవారిపల్లి, తొరటవారిపల్లి, నాయినిపల్లి గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పరిటాల మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టిడిపి కన్వనర్ కూచి రాము, బిసి సెల్ నాయకులు ఆత్మహూరు ముసుగు శ్రీనివాసులు మాట్లాడుతూ.. పర్యవరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొనెదెల రాజశేఖర్, నిడిగల్లు సర్పంచు భూషణ, లక్ష్మణ్ణ, గణేష్, గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే శిక్షతప్పదు

- ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

పుట్టపర్తి, నవంబర్ 14, ప్రభాతవార్త

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటివారికైనా శిక్షతప్పదని శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం అనంతపురం 1వ అదనపుజిల్లా జడ్జి మరియు ఫ్యామిలీ కోర్టు జడ్జి టి.హరిత వెలువరించిన తీర్పులో గంజాయి విక్రయిస్తున్న నిందుతలకు ఒక్కొక్కరికి నాలుగు నెలల జైలు శిక్ష విధించారు. ఈ కేసు వివరాలను ఎస్‌పి వెల్లడిస్తూ 2020 డిసెంబర్ 21వ తేదిన అప్పటి పుట్టపర్తి అర్బన్ పోలీస్ స్టేషన్ సిఐ వెంకటేష్‌నాయక్‌కు రాబడిన విశ్వనీయ సమాచారం మేరకు తన సిబ్బందితో కలసి పుట్టపర్తి నగరంలోని సాయినగర్ ప్రాంతానికి వెళ్ళి అక్కడ ముగ్గురు వ్యక్తులు శ్రీనివాసులు, హర్షవర్ధన్, రమేష్‌లను ప్లాస్టిక్ బ్యాగులో 140 గ్రాముల గంజాయితో స్వాధీనం చేసుకోవడంజరిగిందన్నారు. అప్పటికే వారు 10 గ్రాముల గంజాయి అమ్మినట్లు తెలిపారని, వారిని పెద్దమనుషుల సమక్షంలో అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరచడంజరిగిందన్నారు. వారిపై విచారణలో భాగంగా స్పెషల్‌పిపి లక్ష్మీనారాయణ రెడ్డి ప్రాసిక్యూషన్ తరఫున 5 మంది సాక్షులను విచారించారని, ఇరువర్గాల వాదనలు, కేసు పూర్వాపరాలు పరిశీలించిన మీదట నిందితులపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి ఒక్కొక్కరికి నాలుగు నెలల జైలు శిక్ష మరియు వెయ్యిరూపాలయ జరిమాన విధించడం జరిగిందన్నారు.

## ప్రారంభమైన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కొత్తచెరువు, నవంబర్ 14, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కొత్తచెరువు శాఖ గ్రంథాలయం నందు జాతీయ 56వ గ్రంథాలయ వారోత్సవాలు మంగళవారం గ్రంథాలయ అధికారి జయరాం ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. తొలుత భారత ప్రథమ ప్రధాన, స్వాతంత్ర సమర యోధుడు స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాలికల ఉన్నత పాఠశాల నుండి గ్రంథాలయం వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులుర్యాలీ నిర్వహించారు. అక్కడ ఏర్పాటుచేసిన సమావేశం నందు గ్రంథాలయ అధికారిజయరాం జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠకులు మహమ్మద్, కిష్టప్ప, ఉపాధ్యాయులు బాగ్యలక్ష్మి, రాధాలక్ష్మి, సాయిసుశీల, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం

పుట్టపర్తిటౌన్, నవంబర్ 14, ప్రభాతవార్త

విద్యార్తులు భావిభారత పౌరులని, వారి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారులు ప్రసాద్, ఖాదర్‌వలిలు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని జగరాజుపల్లి గ్రామంలోని మంగళకర ఎడ్యుకేషనల్ ట్రస్ట్‌లో భారత తొలిప్రధాని, స్వర్గీయ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా జరిగిన బాలల దినోత్సవం నందు వారు మాటాల్డఉతూ, విద్యార్థులు విద్యతో పాటు ఆటలలో కూడా రాణించాలన్నారు. మంగళకర ట్రస్ట్ గత 30 యేళ్ళుగా అనాధపిల్లలకు అంకితభావంతో విద్యను అందిస్తూ వారి భవిష్యత్తుకు బంగారు భాట కల్పిస్తుండడం అభినందనీయమన్నారు. ఆనాడు రూత్‌మా, సత్యప్రకాష్‌లు ట్రస్ట్‌కు పునాది వేశారని, వారి ఆశయాలను కొనసాగిస్తూ ఎందరో అనాదలకు విద్యాప్రదాతలుగా నిలిచారన్నారు. అనంతరం క్రీడల్లో ప్రతిభ కనబరచినవిద్యార్థులకు ట్రోఫీలతో పాటు ప్రశంసా పత్రాలను బహ

## సమిష్టి లక్ష్యం ఒకటే వైసీపీని ఓడించడమే

### - మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి - టిడిపి-జనసేన ఆత్మీయ సమావేశం

అనంతపురం అర్బన్, నవంబర్ 14 ప్రభాతవార్త

టిడిపి-జనసేన సమిష్టి లక్ష్యం వైసీపీని ఓ డించడమే అని టిడిపి, జనసేన ఆత్మీయ సమావేశంలో అనంతపురం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. మంగళవారం తెలుగుదేశం, జనసేన ఆత్మీయ సమావేశం నగరంలోని శ్రీసెవెన్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అర్బన్ నియోజకవర్గ టిడిపి, జనసేన నాయకులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ.. అరాచక పాలన అంతమొందించడానికి, న్యాయ బద్ధంగా ప్రజా స్వామ్య బద్ధంగా పరిపాలన సాగించడానికి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వ్యతిరేక పవనాలను అనుకూలంగా మలుచుకుని టిడిపి-జనసేన సంయుక్తంగా ప్రజల వద్దకు వెళతామన్నారు. ప్రజా వ్యతిరేక పాలనను, అంతం చేయడానికి ఉమ్మడి ప్రణాళిక ద్వారా జిల్లా వ్యాప్తంగా, నియోజకవర్గ వ్యాప్తంగా ఏర్పాటు చేసుకొని ముందుకు సాగుతామన్నారు. సమన్వయంతో ముందుకు సాగడానికి క్షేత్రస్థాయిలో ఉమ్మడి ప్రణాళిక, శాసనసభ పార్లమెంట్‌లో అత్యధిక మెజార్టీ సాధనకు కృషి చేస్తామన్నారు. ఇప్పటికే బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ పేరతో, ప్రజ ల్లోకి వెళ్తున్నామని, ఈ నెల 17 నుంచి జనసేన పవన్ కళ్యాణ్ ప్రతి పాది ంచిన అంశాలతో ఉమ్మడిగా ప్రజ ల్లోకి వెళతామన్నారు. స్థానిక సమ స్యలపై ప్రజలకు వివరించి, ఉమ్మడిగా మేనిఫెస్టో రూపొంది స్తున్నామని, 2014 జనసేన పొత్తులో అధికారంలోకి వచ్చామని, అప్పుడు సాధించిన ప్రగతి గురించి ప్రజలకు వివరిస్తామని ఎన్ని కల వరకే కాకుండా భవిష్య త్తులో ఏ విధంగా తీసుకెళ్లాలో నిర్ణయిస్తామన్నారు. సోషల్ మీడియా ద్వారా వైసీపీ చేస్తున్న దుర్నీతిని ఎండగట్టి, ముందుకు సాగుతామన్నారు. నగరం లో వైసీపీ నాయకులు భూ ఆక్రమణలను ఎండగడతామన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ వరుణ్, పెండ్యాల శ్రీలత, భవాని రవి కుమార్, లాయర్ జయరామిరెడ్డి, మధు, టిడిపి నాయకులు సాలార్ బా షా, తలారి ఆదినారాయణ, దేవళ్ల మురళీ, మారుతికుమార్‌గౌడ్, డిష్ నాగ రాజు, వన్నూరు, మార్కెట్ మహేష్, గాజుల ఆదెన్న, ముక్తియార్, తెలుగు మహిళలు స్వప్న, విజయ్‌శ్రీరెడ్డి, సంగా తేజశ్విని తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి-జనసేన నాయకులు

## మాంటిస్సోరిలో ఘనంగా బాలల దినోత్సవం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త

స్థానిక సంగమేష్‌నగర్, గుత్తిరోడ్‌లో మాంటిస్సోరి పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకొని పాఠశాలల ప్రాంగణాలను అత్యంత సుందరంగా అలంకరించారు. డేకలను ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల కరస్పాండెంటగ్ సి.సూర్యనారాయణరెడ్డి నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి తమ విద్యార్థి, ఉపాధ్యాయ బృందంతో కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. తదుపరి పాఠశాల కార్యదర్శి కె.మాధవి జ్యోతి ప్రజ్వలన చేసి సాంస్కృతిక కార్యక్రమాలను ప్రారంభించారు. శాస్త్రీయ, జానపద నృత్యాలు, పాటలు, నృత్యరూపకాలు, నాటికలు ఉపన్యాసాలతో సంబరాలు అంబరాన్నంటాయి. ముఖ్యంగా ఆచార్య దేవోభవ అంటూ సాగిన గురు బ్రహ్మ నృత్యరూపకం తెలుగు పద్య పరిమళాలను వెదజల్లే భువన విజయం, ఆద్యంతం కన్నుల పండువగా కాంతార నృత్య ప్రదర్శన, నవదుర్గాస్తుతి, అందరినీ ఆలోచింప చేసిన మానాన్న నాటిక రక్తికట్టించాయి. నర్సరీ, కెజి చిన్నారులు నెహ్రూ వేషధారులై వేదికపై సందడి చేశారు. తదుపరి బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో విజేతలైన విద్యార్థులకు ముఖ్య అతిథి పతకాలను, ప్రశం సా పత్రాలను అందజేశారు. చివరగా చిన్నారనులకు మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్ కె.పద్మావతి, ఎ.రమాదేవి, విద్యా ర్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాలల దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

## దురాశ దు:ఖానికి చేటు.. మరోసారి నిరూపితం

శింగనమల, నవంబర్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఒక యువకుడికి దురాశకు పోయి మోసపోయి దు:ఖానికి గురైన సంఘటన మరోసారి రుజువైంది. వివరాల్లోకి వెళితే.. మండల కేంద్రంలో ఒక అపరిచిత వ్యక్తి శింగనమలకు చెందిన ఒక ట్రాక్టర్ నిర్వహకుడితో పరిచయం చేసుకుని తనకు తానుగా శింగనమల మరువకొమ్మ వద్ద జరుగుతున్న జాతీయ రోడ్డు నిర్మాణపు పనుల్లో పని చేస్తున్నానని తనకు ఐదు ట్రాక్టర్లు బాడుగకు కావాలని తెలిపారు. బాడుగ కూడా అధికంగా చెల్లిస్తానని చెప్పడంతో సదరు ట్రాక్టర్ యజమాని వెంటనే ఒప్పుకొని మిగతా వారికి కూడా తెలిపాడు. వెంటనే అపరిచిత వ్యక్తి రేపటి నుంచి (బుధవారం నుంచి) ట్రాక్టర్లు తెల్లవారుజామునే రావాలని చెప్పాడు. సరే వస్తామని ట్రాక్టర్ యజమాని చెప్పగా ట్రాక్టర్‌కు డీజిల్ లీటరు 60తో నేను పోపిస్తాను, పెట్రోల్ బంక్ నిర్వహకులు తనకు తెలిసిన వారు అని నమ్మబలికాడు. అతని మాట లు విన్న ట్రాక్టర్ యజమాని ఐదు ట్రాక్టర్లు, జేసిబి డీజిల్ క్యాన్లు తీసుకుని నాయినపల్లి క్రాసింగ్ వద్దగల పెట్రోల్ బంక్ వద్దకు చేరుకున్నారు. అయితే ట్రాక్టర్ యజమాని తాను వెళ్లకుండా ట్రాక్టర్ డ్రైవర్లను పంపాడు. అపరిచిత వ్యక్తి వచ్చిన ట్రాక్టర్లకు పూర్తిగా డీజిల్ నింపి, జేసిబికి పూర్తిగా డీజిల్ క్యాన్లకు కూడా నింపి ఆ విషయం డ్రైవర్‌తో ట్రాక్టర్ యజమానికి చెప్పి 20వేలు తన ఫోన్ పేలోకి నగదు బదిలీ చేయించుకున్నాడు. అనంతరం పెట్రోల్ బంక్‌లో డబ్బులు చెల్లించకుండా ట్రాక్టర్ డ్రైవర్‌తో తన వెంట వస్తే పక్కనే ఉన్న ఏటిఎంలో నగదు డ్రా చేసి ఇస్తానని చెప్పి తీసుకెళ్లాడు. అక్కడికి వెళ్లాక డ్రైవర్ సెల్ తీసుకుని వైన్ షాపు వద్దకు వెళ్లి ఒక బీరు తీసుకుని రావాలని తెలిపాడు. డ్రైవర్ బీరు తీసుకుని ఎటిఎం వద్దకు రాగానే అపరిచిత వ్యక్తి అక్కడ లేకుండా అదృశ్యమయ్యాడు. వెంటనే డ్రైవర్ (తన సెల్‌కూడా అపరిచిత వ్యక్తి తీసుకెళ్లడంతో) ట్రాక్టర్ యజమానులకు ఇతర ఫోన్ నుంచి సమాచారం ఇవ్వడంతో తాను మోసపోయానని తెలుసుకుని, క్యాన్‌లలో పట్టుకున్న డీజిల్‌ను పెట్రోల్ బంక్‌లో వాపస్ ఇచ్చి, ట్రాక్టర్లు, జెసిబిలకు పట్టించిన డీజిల్‌కు నగదు చెల్లించారు. అపరిచిత వ్యక్తులను నమ్మి మోసపోరాదని ఈ సంఘటన తెలియజేస్తోంది.

## గుడికట్ల సంబరాలు విజయవంతం చేయండి

### - రాష్ట్ర కురుబ సంఘం అధ్యక్షులు బోరంపల్లి ఆంజినేయులు

శింగనమల,
నవంబర్ 14 ప్రభాతవార్త

ఈ నెల 19వ తేదిన జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరుగుతున్న గుడికట్ల సంబరాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర కురుబ సంఘం అధ్యక్షులు బోరంపల్లి ఆంజినేయులు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రామస్వామి దేవాలయంలో కురుబ సంఘం మండల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కురుబ సంఘం అధ్యక్షులు బోరంపల్లి ఆంజినేయులు, రాష్ట్ర కురుబ సంఘం అసోషియేట్ అధ్యక్షులు కురుబ కృష్ణమూర్తిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గుడికట్ల సంబరాలు కార్యక్ర మానికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కురుబ ఆత్మ బంధువులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు అందరూ పెద్ద ఎత్తున తరలి రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కురుబ సంఘం మండల అధ్యక్షులు నాగేంద్ర, కురుబ సంఘం జిల్లా యువజన సంఘం ఉపాధ్యక్షులు ఉద్దాల భాస్కర్, మాజీ మండల అధ్యక్షులు వీరనారప్ప, పట్నం నగేష్, చిన్నజలాలపురం సత్య మూర్తి, నాగార్జున, పెరవలి నారాయణస్వామి, లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న కురుబ సంఘం నేతలు

## సాయివిజ్ఞాన్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

అనంతపురం న్యూటౌన్,
నవంబర్ 14 ప్రభాతవార్త

స్థానిక 3వ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఇందులో పాఠశాల డైరెక్టర్లు సి.కరుణాకర్‌బాబు, ఎంపి శ్రీనివాసులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.లావ ణ్య రామ్ పాల్గొన్నారు. ముందుగా పాఠ శాల ప్రధానోపాధ్యాయులు జి.లావ ణ్య రామ్ మాట్లాడుతూ.. అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేశారు. మనదేశ మొట్టమొదటి ప్రధాన మంత్రి అయిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరి ంచుకుని ప్రతి సంవత్సరం బాలల దినోత్సవం జరుపుకుంటారు. ఈ సం దర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. చివరగా విద్యార్థులకు మిఠాయిలు పంచి కార్యక్రమాన్ని ముగించారు.

బాలల దినోత్సవాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

శింగనమల,
నవంబర్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శింగనమల గ్రంథాలయంలో 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఘనంగా ప్రారంభ వేడుకలు నిర్వహించారు. ఇదే రోజు జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శింగనమల గ్రంథాలయ అధికారి కృష్ణ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకుడు లక్ష్మినారాయణ, గోపాల్‌రెడ్డి, ఆంజినేయులు, నారాయ ణస్వామి, ఆచారి, గోగుల ఆంజినేయులు, రంగప్ప, తదితరులు పాల్గొన్నారు.

జవహర్‌లాల్ నెహ్రూ చిత్రప టానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

## మోక్షిత్ పాఠశాలలో చిల్డ్రన్స్ డే వేడుకలు

అనంతపురం న్యూటౌన్,
నవంబర్ 14 ప్రభాతవార్త

స్థానిక విన్సెంట్ ఫెర్రర్ నగర్‌లోని శ్రీషిర్డిసాయి మోక్షిత్ పాఠశాలలో నవంబర్ 14 చిల్డ్రన్స్‌డే వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ కార్య క్రమంలో 2కె రన్ నిర్వహించారు. 2కె రన్‌ను పాఠశాల దగ్గర నుంచి మరల పాఠశాల వరకు జెఎన్‌టియు నుంచి పాఠశాలీ వరకు మొత్తం రెండు కిలో మీరట్లు నిర్వహించారు. ఈ 2కె రన్ కార్యక్ర మాన్ని ముఖ్య అతిథులుగా విచ్చేసిన 1 టౌన్ సిఐ రెడ్డప్ప, జెఎన్‌టియు ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ జ్యోతిరెడ్డి, ఫ్లాగ్ ఆఫ్ చేసి రన్‌ను ప్రారంభి ంచారు. ఈ కార్యక్రమంలో సుబ్బారెడ్డి మాట్లా డుతూ.. పిల్లలకు చదువుతో పాటు ఆటలు కూడా చాలా అవసరమని తెలియ జేశారు. ఈ కార్యక్రమం తరువాత పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహజంచారు. ఈ కార్యక్రమంలో పిల్లలు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

2కె రన్‌ను నిర్వహిస్తున్న దృశ్యం

## దళితుల భూములు కనిపిస్తే కబ్జా చేస్తున్నారు

### - రాజకీయ రెవెన్యూ కుమ్మక్కై అన్యాయం జరుగుతోంది.. సాకే హరి

అనంతపురం న్యూటౌన్,
నవంబర్ 14 ప్రభాతవార్త

దళిత, గిరిజనుల భూములు కనిపిస్తే చాలు దర్జాగా కబ్జా చేస్తున్నారని ఏమిటి అన్యాయమని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి ప్రశ్నించారు. మంగళవారం అనంత పురం రూరల్ తహశీల్దారు విజయలక్ష్మి వారిని దళితుల భూములు కాపాడాలని భూ బాధితులతో కలిసి జేఏసి ఆధ్వ ర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం కార్యాలయం అవరణ లోనే పలు భూ సమస్యలను వివరిస్తూ విలేకరులతో సాకే హరి మాట్లాడారు. భూ ముల ధరలకు రెక్కలు రావడంతో దళితుల భూములనే లక్ష్యంగా చేసుకొని ఇష్టానుసారంగా ఆక్రమించుకొని మోసం చేస్తున్నారన్నారు. కక్కల పల్లి రూరల్ పరిధిలోని సర్వే నెంబర్ 327-1, 327-2లో దళిత సంజీవప్ప పూర్వం నుంచి 16:70 సెంట్ల భూమి సాగు చేశారు. మరణాంతరం వారసు లకు దక్కకుండా ఓ బడా బాబు, స్థానిక ప్రజా ప్రతినిధి సగానికి పైగా ఆక్రమి ంచుకున్నారని వాపోయారు. చివరికి కమ్యునిస్టులు సైతం పేదలకు ఇల్లు పేరుతో కొట్టాలు వేయడం బాధాకరమన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి నూరేళ్లు ఆరోగ్యంగాజీవించాలి

### ఎడిసిసి బ్యాంక్ డైరెక్టర్ జనార్దన్‌రెడ్డి.

అనంతపురం రూరల్,
నవంబర్ 14 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గ వైకాపా సీనియర్ నాయకుడు తోపుదుర్తి చందు సుఖ సంతోషాలతో నూరేళ్ళు ఆరోగ్యంగా జీవించాలనిఎడిసిసి బ్యాంక్ డైరెక్టర్ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాప్తాడు నియోజకవర్గ వైకాపా సీనియర్ నాయకుడు తోపుదుర్తి చందు జన్మదిన వేడుకలను ఆయన నివాసంలో ఎడిసిసి బ్యాంక్ డైరెక్ట ర్ జనార్దన్‌రెడ్డినాయకులతో కలిసి ఆయనకు గజమాలతో సన్మానించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గ వైకాపా సీనియర్ నాయకుడు తోపుదుర్తి చంద్ర శేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలను నియోజకవర్గంలోని వైకాపా నాయకులు ఘ నంగా నిర్వహిస్తుకోవడం జరిగిందన్నారు. తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి సుఖ సంతోషాలతోను, నూరేళ్లు ఆరోగ్యంగాను,కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని ఆ దేవుని కోరుకో వడం జరుగుతుందన్నారు. సిఎం జగన్ పాలనలో రాష్ట్రంలోని ప్రజలు అదే విధంగా ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పాలనలో నియోజకవర్గంలోని ప్రజలందరు సుఖ సంతోషాలతో పాటు ఆనందంగా జీవించడం జరుగుతుందన్నారు. ఈ వేడుకల్లో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎడిసిసి బ్యాంక్ డైరెక్టర్ జనార్దన్‌రెడ్డి.

## ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శికి నోటీస్

అనంతపురం న్యూటౌన్,
నవంబర్ 14 ప్రభాతవార్త

ఏపిటిఎఫ్ తలపెట్టిన ఛలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లకుండా నిలవరించాలని ఉద్దేశ్యంతో రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులుకు మంగళవారం పోలీసులు నోటీసులు అందించారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటాలు చేస్తూనే ఉంటామని ఆయన తెలిపారు.

నోటీసులను అందజేస్తున్న దృశ్యం

## 16న కార్తిక మాసం లక్ష దీపోత్సవం

అనంతపురం, నవంబర్ 14 ప్రభాతవార్త బ్యూరో

శ్రీషిర్డిసాయి బాంబా సేవా సంఘం ఆధ్వర్యంలో వేమన టెలిఫోన్ భవన్ ఎదురుగా ఉన్న బాబా మందిరంలో ఈ నెల 16 గురవుఆరం సాయంత్రం 6:30 గంటలకు కార్తిక మాసం లక్ష దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షులు వి.జయచంద్రచౌదరి తెలిపారు. ప్రతి సంవత్సరంలాగే ఈ ఏడాది కూడా కార్తిక మాసం లక్ష దీపోత్సవం కార్య క్రమం నగరంలోని భక్తులు పాల్గొని శివకృపకు పాత్రులు కావాలని కోరారు.

షిర్డిసాయి బాబా మూల విరాట్

## జగన్ పాలనలో అర్భాటమే తప్ప అభివృద్ధి శూన్యం

### - రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు చంద్రబాబు గ్యారెంటీ - పామిడి 13వ వార్డు భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

పామిడి, నవంబర్ 14 ప్రభాతవార్త

జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఆర్భాటమే తప్ప అభివృద్ధి శూన్యంగా మారిందని గుంతకల్లు మాజీ ఎమ్మెలే య, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జితేంద్రగౌడ్ ధ్వజమెత్తారు. రాబోవు ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా అడుగులు వేస్తూ లక్ష్యానికి అనుగుణంగా కార్యక్రమాలను నిర్వహిస్తున్న గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ మంగళవారం సాయంత్రం పట్టణం లోని 13వ వార్డులో టిడిపి రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆధ్వర్యంలో జరిగిన భవిష్యత్తుకు గ్యారె ంటీ కార్యక్రమంలో పాల్గొని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య విధానాలను ప్రజలకు వివరిస్తూ టిడిపిని గెలిపించి చంద్రబాబునాయుడును మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలను అభ్యర్థించారు. రాష్ట్రంలోని 5 కోట్ల మంది ప్రజల భవిష్యత్తుకు చం ద్రబాబు నాయుడు గ్యారెంటీ అన్నారు. మహిళలకు మహాశక్తి భరోసా కల్పిస్తో ందని తెలిపారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావటం ద్వారనే ఆం ధ్రప్రదేశ్ అభివృద్ధి సాధ్యం అవుతుందన్నారు. మహాశక్తి ద్వార 18 ఏళ్ళు నిం డిన వారికి ఆడబిడ్డ నిధి కింద రూ.1500, తల్లికి వందనం కింద ఇంటిలో విద్యనభ్యశిస్తున్న వారిలో ఒక్కొక్కరికీ రూ.15 వేలు, ధీపం పథకం కింద ప్రతి కుంటుంబానికి ఏడాదికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేయటం జరుగుతుందన్నారు. ఉచిత బస్సు ప్రయాణం పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళల కు టికెట్లు లేని ప్రయాణ సౌకర్యం, అన్నదాత పథకం కింద ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు అందజేస్తారని తెలియజేస్తూ యువగళం పేరుతో నిరుద్యోగ యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తూ ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3 వేలు నిరుద్యోగ భృతిని అందిస్తారని బిసిలకు రక్షణ చట్టాన్ని తీసుకొచ్చి వారికి అన్ని విధాల అండగా నిలుస్తూ పేదలను సంపన్నులను చేస్తూ ఐదేళ్ళలో పేదల ఆధాయాన్ని రెట్టింపు, ఇంటి ంటికి మంచి నీటి పథకం ద్వార ప్రతిఇంటికి ఉచితంగా ట్యాప్ కనెక్షన్ అంద జేయా లని నిర్ణయిస్తూ చంద్రబాబునాయుడు అన్నివ ర్గాల భవి ష్యత్తుకు గ్యారెంటీని ఇస్తు న్నారన్నారు. అంతకుముందు గ్రామ స్థులు టిడిపి శ్రేణులు మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్‌కు ఘనస్వాగతం పలుకుతూ సన్మానించారు. ఈకార్యక్రమంలో గుత్తి, గుంతకల్లు మార్కెట్ యార్డుల మాజీ చైర్మెన్లు కత్రి మల ప్రభాకర్‌చౌదరీ, గుమ్మనూర్ వెంకటేష్, టిడిపి పట్టణ అధ్యక్ష, కార్య దర్శులు జింకల రామకృష్ణ, వడ్డేశివ, జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్, రూరల్ ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాసులు, మైనా ఈర్లకన్వీనర్ కొట్టం మాలిక్, జిల్లా కార్యదర్శి మహమ్మద్‌రఫీ, మాజీ ఎంపీ టీసీ సభ్యులు జయకుమార్, మాజీ కన్వీనర్లు కరూరు శివశంకర్, మోహన్, నాయకులు కుమార్, వడ్డే సుదర్శన్, గాధిలింగగౌడ్, సూర్య నారాయణ, రంగనాయకులు, మహబూబ్‌బాషా, పఠాన్ షేర్‌ఖాన్, రంగముని తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

.మహిళలకు చంద్రబాబునాయుడు ప్రకటించిన పథకాలను వివరిస్తున్న మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

## యేసు ప్రభువు లోకరక్షకుడు పాప వియోచన కొరకు దేవుడు మనిషిగా పుట్టాడు

### పాస్టర్ల సంక్షేమానికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి - దేశంలో ఎక్కడా పాస్టర్లకు గౌరవ వేతనం ఇచ్చిన దాఖలాలు లేవు - ఏపిలో పాస్టర్లకు గౌరవ వేతనం ఇస్తున్న గొప్ప నాయకుడు సిఎం జగన్‌మోహన్‌రెడ్డి - జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ 41వ సర్వసభ్య సమావేశంలో ఏపి క్రైస్తవ,మైనార్టీ విభాగ ప్రభుత్వ సలహదారులు ఫాదర్ ఎం.బాలస్వామి

అనంతపురం రూరల్,నవంబర్ 14 ప్రభాతవార్త:

యేసుప్రభువులోకరక్షకుడుపాప వియోచన కొరకు దేవుడు మనిషిగా పుట్టా డం జరిగిందని అదే విధంగా రాష్ట్రంలోని పాస్టర్ల సంక్షేమానికి సిఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో కృషి చేయడం జరుగుతుందని ఏపి క్రైస్తవ, మైనార్టీ విభాగ ప్రభుత్వ సలహదారుడు రెవ. డా.ఫాదర్ ఎం.బాలస్వామి. పేర్కొ న్నారు. మంగళవారం రాచానపల్లి పంచాయితీలోని యేసు కృపా మం దిరంలో జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నెహెమ్యా రెడ్డివారి నాగరాజు ఆధ్వర్యంలో 41వసర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులుగాను అతిథిగా ఏపి క్రైస్తవ,మైనార్టీ విభాగ ప్రభుత్వ సలహదారులు రెవ.డా.ఫాదర్ ఎం. బాల స్వామి హాజరై య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసు ప్రభువు లోకరక్షకుడు లోకంలో చేయు పాపములు వియోచన కొరకు దేవుడు మనిషిగా పుట్టి మానవులు చేయు పాపములను భరించి మానవజాతికి రక్షణగా ఉండి నిత్య జీవనం కలుగచేయటం జరుగుతుందన్నారు.జిల్లా పాస్టర్ వెల్ఫేర్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షులు నెహెమ్యా రెడ్డివారి నాగరాజు ఆధ్వర్యంలో 41వ సర్వసభ్య సమావేశం వేడుకలను నిర్వహించడం ఎంతో సంతోషమ న్నారు .క్రైస్తవులు సహోదరులందరు ఒకే కుటుంబం క్రీస్తు శరీరంలోని అవయ వములు అవ యవమైన ప్రతిభాగం దేవుని నామ మహిమార్థము సేవ చేయా లని రాష్ట్రం,నాయకులు,అధికారుల కోసం అందరూ ప్రార్థించాలన్నారు.సిఎం జగన్‌మో హన్‌రెడ్డి క్రైస్తవ సమాజం కొరకు వారి అభ్యున్నతి కోసం ఎంతో ఆలోచిస్తూ దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయునటువంటి కార్యక్రమాలు, పథకాలు ప్రవే శపెట్టి పాస్టర్లకు గౌరవ వేతనం,యెరూషలేము యాత్రకు రాయితీలు కల్పి స్తున్న గొప్ప నేత అన్నారు.పాస్టర్ నవీన్‌కుమార్ ప్రార్థనంతో ముగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్.ఎన్.కె.జార్జ్,ఏపిఎస్‌పిఎఫ్ రాయలసీమ రీజనల్ చైర్మన్ బందెలరాజు,పాస్టర్ వేణుగోపాల్‌రెడ్డి,పాల్ కిరణ్, జాన్ వెస్లీ,సునీల్, డానీ, విల్సన్, ఫిలిప్,చల్లా కిషోర్,ఆనంద్‌రెడ్డి. సంఘం నాయకులు పాస్టరు మనష్,మార్క్,ఆనంద్, జీవన్‌బాబు,రూపేష్, శాంత వర్దన్, జాషువా జహంగీర్, అధిక సంఖ్యలో దైవ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపి క్రైస్తవ,మైనార్టీ విభాగ ప్రభుత్వ సలహదారులు డా.ఫాదర్ ఎం.బాలస్వామి

ఎం.బాలస్వామిని సన్మానిస్తున్న జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్.

## తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నీరుగంటీ నారాయణరెడ్డి

అనంతపురం రూరల్,
నవంబర్ 14 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గ వైకాపా సీనియర్ నాయకుడు తోపుదుర్తి చంద్ర శేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన నివాసంలో మంగళవారం కట్టకిందపల్లి వైకాపా సీనియర్ నాయకుడు నీరుగంటీ నారాయణరెడ్డి నాయకులతో కలిసి ఆయనకు పుష్పగుచ్చాం అందజేసి పుట్టిన రోజు శుభా కాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గ వైకాపా సీనియర్ నాయకుడు తోపుదుర్తి చంద్ర శేఖర్‌రెడ్డి జన్మదిన వేడుకలను నియోజకవర్గంలోని వైకాపా నాయకులు ఘనంగా నిర్వహిస్తుకోవడం జరిగిందన్నారు. తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి సుఖ సంతోషాలతోను, నూరేళ్లు ఆరోగ్యంగాను,కుటుంబ సభ్యులతో సంతోషంగా జీవించాలని ఆ దేవుని కోరుకో వడం జరుగు తుందన్నారు. సిఎం జగన్ పాలనలో రాష్ట్రంలోని ప్రజలు అదే విధంగా ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి పాలనలో నియోజకవర్గంలోని ప్రజలందరు సుఖ సంతోషాలతో పాటు ఆనందంగా జీవించడం జరుగుతుందన్నారు. ఈ వేడుకల్లో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తోపుదుర్

# జగనన్నతోనే ప్రజల అభ్యున్నతి - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల, నవంబర్ 14 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రజల అభ్యున్నతి సాధ్యమని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. ఆమె మంగళవారం నియోజకవర్గ పరిధిలోని గార్లదిన్నె మండలంలో పాపనే పాళ్యం, తిమ్మంపేట, కనంపల్లి గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అర్హులందరికీ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌దే అన్నారు. చంద్రబాబు హయాంలో నాయకులు ఎంపిక చేసిన వారికి మాత్రమే పథకాలు అందాయన్నారు.

సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

**రెండు కోట్లతో నిర్మించిన కనంపల్లి రోడ్డు ప్రారంభం :** రెండు కోట్ల రూపాయలతో కనంపల్లి నుంచి ఏకుల నాగేపల్లి వరకు నిర్మించిన రోడ్డును ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గిరిజమ్మ, రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డిలు ప్రారంభించారు. కనంపల్లి గ్రామంలో రైతుల సౌకర్యార్థం, ఏడిసిసి బ్యాంకు, నాబార్డు సహ కారంతో 40 లక్షలతో నిర్మించిన గోదామును ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మా వతి, ఏడిసిసి బ్యాంకు చైర్‌పర్సన్ ఎం.లికిత ప్రారంభించారు. అనంతరం జగన న్న ఇల్లు పథకంలోభాగంగా లబ్దిదారులు ఎన్.జయలక్ష్మి నూతనంగా నిర్మిం చిన ఇంటిని వారు ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఏడిసిసి బ్యాంకు సిబ్బంది, సచి వాలయ సిబ్బంది వైఎస్ఆర్ సిపి నాయకులు, కార్యకర్తలు, వాలెంటీర్లు పాల్గొన్నారు.

# ప్రజల జీవన ప్రమానాల్లో విప్లవాత్మకమైన మార్పులు - ఎమ్మెల్యే

గాండ్లపెంట,నవంబర్ 14,ప్రభాతవార్త: గాండ్లపెంట మండ లం, గాండ్లపెంట గ్రామ సచివాలయం పరిధి నందు నిర్వహించిన ఏపికి జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమంలో రదిరి ఎమ్మెల్యే డాక్టర్ పి.వి. సిద్ధారెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.జగనన్న అధికారంలోకి వచ్చిన తర్వత అనేక సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రజల జీవన ప్రమాణాల్లో ఎన్నో విప్లవాత్మకమైన మార్పులు తీసుకోచ్చాం ్నారు. తాము చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను ప్రజల ఇంటి వద్దకే అందజేస్తూన్న ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు వివరించి జగన్మోహన్‌రెడ్డి ముఖ్య మంత్రి గా మళ్లీ ఎందుకు కావాలో వారి ప్రాముఖ్యతను తెలియజ ేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిపిలు, జడ్పిటిసిలు.మండల అధికా రలు, వైస్ ఎంపిపిలు.కో అప్షన్ సభ్యులు, ఎంపిటి సిలు,మండల కన్వీనర్లు,జెసిఎస్ ఇంచార్జ్‌లు, సర్పంచ్‌లు, వివిధ శాఖల చైర్మన్‌లు,డైరెక్టర్లు,మాజీ ప్రజా ప్రతిని ధులు, సోషియల్ మీడియా సోధరులు తదితరులు పాల్గొన్నారు.

పర్యటిస్తున్న ఎమ్మెల్యే

# బీసీలు, దళితులే లక్ష్యంగా పోలీసు కేసులు... మాజీ మంత్రి కాలవ

రాయదుర్గం, నవంబర్ 14 ప్రభాతవార్త:

రాయదుర్గం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులపై పోలీసులు ఎడాపెడా కేసులు నమోదు చేయడం అన్యాయమనని టిడిపి పోలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు తీవ్రంగా ఆక్షేపించారు. టిడిపిలో చురుకుగా ఉన్న నాయకులను ఇబ్బంది పెట్టాలని ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పోలీసులపై ఒత్తిడి తెచ్చి కేసులు పెట్టిస్తున్నాడని మంగళవా రం ఓ ప్రకటనలో ఆరోపించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పోలీసులను అడ్డుపెట్టుకుని తమ వారిని భయపెట్టే కుట్ర జరుగుతోం దన్నారు. వైసీపీ వారు ఫిర్యాదు చేసిందే తడువుగా కేసులు పెట్టడమేమిటని ప్రశ్నించారు. బొమ్మనహాళ్ మండలం డి.హోన్నూరులో స్థానిక వైకాపా నాయుడు ఫిర్యాదు ఇస్తే, మాజీ సర్పంచ్ వాల్మీకి కేశప్పపై నాన్ బెయిలబుల్ సెక్షన్లు పెట్టి సోమవారం రిమాండ్‌కు పంపారన్నారు. అయితే కోర్టు స్టేషన్ బెయిలివ్వాలని ఆదేశించడంతో కేశప్పను ఎలాగైనా జైలుకు పంపాలన్నా వైసీపీ నాయకుల కుట్రలు ఫలించలేదన్నారు. పార్టీలో ఆయన క్రీయా శీలకంగా పనిచేస్తున్నారన్న కసితోనే కేశప్పపై ఎమ్మెల్యే కక్షగట్టాడన్నారు. జగనే ఎందుకు కావాలంటే అనే కార్యక్రమం ముసుగులో దర్గా హో న్నూరులో కొప్పరం మనోహర్ అనే వైసీపీ నాయకుడు తనను, వాల్మీకి కేశప్పను ఇష్టా రీతిన మాట్లాడాడన్నారు. ఎలాంటి అధారాలతో తమపై ఆరోపణలు చేశా వని సదరు మనోహరును ప్రశ్నిం చిన కేశప్పపై అన్యాయంగా కేసు పెట్టారన్నారు. కణేకల్లు మండలం హనకనహాళ్ గ్రామానికి చెం దిన దళిత యువకుడు వెట్టి ఆంజిబాబు సామాజిక మధ్యమాల్లో ఎమ్మె ల్యేఅ వినీతిని ప్రశ్నించాడని వైసీపీ సోషిల్ మీడియా ప్రతినిధుల ఫిర్యాదు మేరకు సోమవారం స్థానిక పోలీసులు కేసు నమోదు చేశార న్నారు. మరి మంత్రిగా పనిచేసిన తనపై చా లా అసభ్యంగా, అత్యంత అభ్యం తరకరంగా వైసీపీ వారు పెడుతున్న సోషల్ మీడియా పోస్టులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని కాలవ సూటిగా ప్రశ్నించారు. సదరు పోస్టు లపై పలుమార్లు తాము ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు లేవన్నారు. ఇలా ఎంతకాలం ఏకపక్షంగా కేసులు పెడతారని నిలదీశారు. ఎమ్మెల్యే ఒత్తిడితో అన్యాయంగా తమ పార్టీ వారిని ఇబ్బంది పెడితే తాము ఊరుకునేది లేదని హెచ్చరించారు.

మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

# పుస్తకం.. ఓ మంచి నేస్తం

## - పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాం - ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 14 ప్రభాతవార్త

మంచి పుస్తకాన్ని కొనుక్కుని చదువుతుంటే గొప్ప స్నేహితుడు దొరికినంత అనుభూతి కలుగుతుందని, పుస్తకాలు మంచి నేస్తాలని అనంతపురం ఎమెల్యే అనంత వెంకటరామిరెడ్డిఅన్నారు. అందుకే చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కాని ఒక మంచి పుఏస్తకాన్ని కొనుక్కో అని కందుకూరు వీరేశలింగం పంతులు అన్నారని గుర్తు చేశారు. మంగళవారం నగరంలోని జిల్లా గ్రంథాలయంలో బాలల దినో త్సవంతోపాటు 56వ జాతీయ గ్రం థాలయ వారో త్సవాలు నిర్వహజంచారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మంచి పుస్తకాలతో మానసిక వికాసం కలుగుతుందన్నారు. గ్రంథాలయ అభివృద్ధికి గ్రంథాలయ చైర్మన్ ఉమాదేవితో శ్రమిస్తోందని అభినందించారు. అనంతరం గ్రంథాలయం వారోత్సవాల ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉమాదేవి, మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మ ఏయర్ కొగటం విజయభా స్కర్‌రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎల్ఎం.మో హన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

# సంక్షేమ పథకాలన్నీ సమర్థవంతంగా అమలు చేసిన జగన్ ఒక్కడే

## - అందుకే ఏపికి మళ్లీ జగనన్న అవసరం - మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

బెలుగుప్ప, నవంబర్ 14 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల పరిధిలోని దుద్దేకుంట గ్రామంలో వై ఏపి నీడ్స్ జగనన్న కార్యక్రమంలో 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరే అని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. సచివాలయానికి ముఖ్య అతిథిగా విశ్వేశ్వర్‌రెడ్డిని, కార్యక్రమానికి సర్పంచు రత్నమ్మ, ఎంపిపి పెద్దన్న అధ్యక్షత వహించారు. ముందుగా గ్రామానికి సంబంధించి సంక్షేమ పథకాలు కార్యక్ర మాన్ని అమలు చేసే బోర్డును ఆవిష్కరించారు. గ్రామ ప్రధాన కూడలిలో వైఎస్ఆర్‌సిపి జెండాను ఎగురవేశారు. ఈ సమావేశంలో విశ్వేవ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్య మంత్రి చేసిన మేలును వివరించారు. గత నాలుగు సంవత్సరాల్లో గ్రామంలోని ప్రజలకు నగదు బదిలీ కింద 19 కోట్లు ప్రజల ఖాతాల్లోకి జమా చేశారన్నారు. నాన్ నగదు బదిలీ కూడా 21 కోట్లు ప్రజలు లబ్ది పొందారని తె లిపారు. అనేక అభివృద్ధి కార్య క్రమాలు జరిగాయని, సీఎం జగనన్న పాలనలో సంక్షేమం, అభివృద్ధికి అధిక ప్రాధాన్యతని చ్చారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజి నేయులు, సింగిల్ విండో ప్రెసిడెంట్ శివలింగ, ఆవులన్న సింగిల్ విండో ప్రెసిడెంట్ శ్రీనివాసులు, మండల కన్వీనర్ మచ్చన్న, మండల ఇన్‌చార్జ్ రమేష్, కరుణాకర్, హనుమంతరాయుడు, పుల్లయ్య, సర్పంచులు ఎరిస్వామి, ఎంపిటిసి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బోర్డును ఆవిష్కరిస్తున్న విశ్వేశ్వర్‌రెడ్డి

# చంద్రబాబుతోనే రాష్ట్రానికి జవసత్వాలు - స్పష్టం చేసిన మాజీ మంత్రి పల్లె

ఓబుళదేవరచెరువు, నవంబర్ 14, ప్రభాతవార్త : జగన్ పాలన పట్ల ప్రజలు నైరాశ్యంలోకి వెళ్లారని చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రానికి జవసత్వాలు తీసుకురాగల సమర్థుడని ప్రజలు అంటున్నారని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వేమారెడ్డిపల్లిలో పల్లె విలేకరులతో మాట్లాడుతూ...జగన్ పిచ్చితుగ్లక్ పాలన పట్ల ప్రజలు విసిగి వేసారి పోయారన్నారు. రాష్ట్రంలో అన్యాయాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టి కక్ష్య సాధిస్తున్నారన్నారు. అభివృద్ధిని విస్మరించి తన సొంత ఆదాయాలను పెంచుకోవడంపైనే శ్రద్ధ వహిస్తున్నాడన్నారు. వైసిపి అధికారంలోకి వచ్చాక మధ్యపాన నిషేదం చేస్తానని రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చి విస్మరిం చారన్నారన్నారు. దేశంలో ఎక్కడా లేని కల్తీ మద్యాన్ని రాష్ట్రంలో అమ్ముతూ తన సొంత ఖజానా పెంచుకోవడంమే కాక ప్రజల ప్రాణాల్ని హరిస్తున్న నరకాసురుడన్నారు. ప్రతి యేటా జాబ్ క్యాలెండ్ విడుదల చేసి యువతకు లక్ష ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను మభ్యపెట్టాడన్నారు. ప్రతి పక్షనాయకుడు చంద్రబాబుపై నిరాధారమైన ఆరోపణలతో 52 రోజుల పాటు కారాగారంలో ఉంచి జగన్ పైశాచిక ఆనందం పొందాడన్నారు. రాష్ట్రంలో అభివృది చిరునామా గల్లంతైదని, రాష్ట్రం ఎటువైపు వెళుతోందో యువత, మేధావులు ఆలోచించి సమర్థవంతమైన నాయకున్ని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని పల్లె విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి వల్లెపు సోమశేఖర్, పార్లమెంట్ తెలుగురైతు మీడియా కోఆర్డినేటర్ జాకీర్ అహమ్మద్, నాయకులు గన్‌రెడ్డి, రమణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె

# వార్త విలేకరి రామాంజిపై పోలీసులు పెట్టిన సిఆర్ 273ఐ3 కేసులో తిరస్కరణ

విలేకరి రామాంజనేయులు

మడకశిర నవంబర్ 14 ప్రభాతవార్త; పాలకుల ఒత్తిడితో ఏమో కానీ వార్త టౌన్ విలేకరి రామాంజినేయులు పై కేసు నమోదు చేసి రిమాండుకు తరలి ంచాలన్న తలంపుకు గౌరవనీయులు మడకశిర జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మ్యాజిస్టేట్ ముందు హాజరు పరుచగా ముద్దాయి తరపు న్యాయవాది హెచ్.ఎస్. నారా యణ గౌడు పై కేసులో పొందుపరచిన సెక్షన్లు 153/ఏ, 505 క్లాస్(2) ఆర్/డబ్ల్యూ 34 ఐపిసి కేసులో రిమాండును గౌరవ కోర్టు తిరస్కరించగలరని కోరగా ఇరుపక్షాల వాదనలు విన్న తర్వాత కేసుకు సంబంధించిన రికార్డులను పరిశీలించి గౌరవ న్యాయమూర్తి రిమాండ్‌ను తిరస్కరించారు. ఈసందర్భంగా పాత్రికేయులు న్యాయవాదికి ధన్యవాదాలు తెలియజేశారు.

# సంక్షేమ పాలనకు..జగనన్న కావాల్సిందే..ఎమ్మెల్యే పద్మావతి

బుక్కరాయసముద్రం నవంబర్ 14 ప్రభాతవార్త

సంక్షేమ పాలన కొనసాగాలంటే రాష్ట్రనికి వైయస్ జగన్మోహన్‌రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి కావాల్సిందేనని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు.మంగళవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం 1 నందు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆధ్వర్యంలో ఆంధ్ర ప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించా రు.ముందుగా సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టి పార్టీ జెండా ఎగురవే శారు.అనంతరం ఎమ్మెలే మాట్లడుతూ సంక్షేమ పాలనతో పేద,మధ్య తరగతి కుటుంబాలకు సిఎం వైయస్ జగన్మోహన్‌రెడ్డి అండగా నిలుస్తున్నారు.గ్రామ సచివాలయం 1 పరిదిలో నాలుగున్నరేళ్ళలో డీబీటీ,నాన్ డీబీటీ క్రింద దాదాపు రూ,40.07 కోట్లను పేదలకు అందించామ న్నారు.ప్రతి ఒక్కరూ ఈ సంక్షేమం సాగాలని రాష్ట్రనికి మళ్ళీ జగనే కావాల ని ఆకాంక్షిస్తున్నారని వెల్లడించారు.ఇంటింటికి ప్రభుత్వం చేసిన మంచిని వివరించారు.వై ఏపీనీడ్స్ జగన్ బుక్‌లెట్‌లను పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో రమణారెడ్డి, ఎంపీపీ సునీత,జడ్పిటీసీ నీలం భాస్కర్, సర్పం చు పార్వతి,వైస్ సర్పంచు వరలక్ష్మి,ఎంపీటీసీ కాలవ వెంకటలక్ష్మి, జెసీఎస్ మండల కన్వీనర్ బయపరెడ్డి ,ముత్యాలుశీనా, పురుషోత్తం,నందినేని మల్లి,పూలనారాయణస్వామి,రాష్ట్ర మహిళావిభాగ కార్యదర్శి మనేరికొండమ్మ,కాలవ నారాయణస్వామి, ముత్యాలు రంగా ,తో పాటు పలువురు వైసీపీ నాయకులు,కార్యకర్తలు లతదితిరులు పాల్గొన్నారు.,

సంక్షేమపథకాల బోర్డును ఏర్పాటు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పద్మావతి

# భవిష్యత్తుకు గ్యారెంటీ-ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమంను పకడ్బందీగా నిర్వహించండి

## - వాలంటీర్లతో అధికార పార్టీ చేయిస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి

## - క్లస్టర్, యూనిట్ ఇంచార్జులు, బూత్ కన్వీనర్ల సమావేశంలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

ఉరవకొండ, నవంబర్ 14 ప్రభాతవార్త

నెల రోజులపాటు నిర్వహించతలపెట్టిన భవిష్యత్తుకు గ్యారెంటీ-ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ పిలుపుని చ్చారు. మండల పరిధిలోని తన స్వగ్రామమైన పెద్దకౌ కుంట్లలో మంగళవారం కూడేరు, విడపనకల్లు మండ లాల క్లస్టర్-1 పరిధిలోని క్లస్టర్ ఇంచార్జులు, యూనిట్ ఇంచార్జులు, బూత్ కన్వీనర్లు, ముఖ్య నాయకులతో ఎమ్మెల్యే ప్రత్యేక సమావేశం నిర్వహి ంచి వారికి దిశా నిర్దేశం చేశారు. అధికార వైసీపీ వాలం టీర్లతో తెలుగుదేశం పార్టీపై దుష్ప్రచారం చేయిస్తోందని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఇప్పుడు అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలు అగిపోతాయని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని దాన్ని తిప్పికొట్టాలన్నారు. భవిష్యత్తుకు గ్యారెంటీ-ఇది బాబు గ్యారెంటీ కార్యక్రమం ద్వారా ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టబోయే మహాశక్తి, ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, అన్నదాత, యువగళం కార్యక్రమాల గూర్చి సవివరించాలన్నారు. అదేక్రమంలో పోలింగ్ బూత్‌ల వారిగా ఓటర్ల జాబితాపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. అధికార పార్టీ నాయకులు కుట్రలు చేసి తెలుగుదేశం పార్టీ మద్దతు దారుల ఓట్లు తొలగిం చకుండా గట్టి నిఘా ఉంచాలన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో కూడేరు మండలంలోని కూడేరు, కడదర కుంట, చోళసముద్రం, జయపురం, ఎం. ఎం.హళ్లి, పి.నారా యణ పురం, కరుట్లపల్లి, ముద్దలాపురం, అంతరగంగ, విడపనకల్లు మండలంలోని డోనేక ల్లు, గడేకల్లు, హంచనహాల్, పొలికి, వేల్పుమడుగు, మళాపురం, ఆర్. కొట్టాల, విడపనకల్లు, వి.కొత్తకోట గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

హాజరైన కూడేరు, విడపనకల్లు మండలాలకు చెందిన క్లస్టర్, యూనిట్ ఇంచార్జులు, బూత్ కన్వీనర్లు

# అమడగూరులో వైసిపి నుండి టిడిపిలోకి భారీగా చేరికలు

## - ముఖ్యఅతిథులుగా హాజరైన ఉమ్మడి జిల్లా నాయకులు

అమడగూరు, నవంబర్ 14 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీచౌడేశ్వరి కళ్యాణమండపంలో మంగళవారం ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి బహిరంగసభలో రెడ్డివారిపల్లి, కొలిమిరాలపల్లి, ఎర్రగుండ్లవారిపల్లి గ్రామాలకు చెందిన దాదాపు 120 కుటుంబాలు వైసిపి వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం సభకు హాజరైన కదిరి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కందికుంట వెంకటప్రసాద్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పుల రాష్ట్రంగా దేశంలో మొదటి స్థానంలో వుందన్నారు. ఒకే ఒక ఛాన్స్ అంటూ తెలుగువారిని నిండా ముంచేశారన్నారు. భవిష్యత్తు ఆలోచన లేని నాయకున్ని ఎన్నుకుంటే రాష్ట్ర ప్రజలకు ఏమి జరిగిందో ప్రజలందరికి తెలిసిపోయిందన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైసిపి పార్టీని ఇంటికి పంపడానికి సిద్ధంగా వున్నారని ముఖ్యంగా ఆడపడచులు ఆవేశంగా వున్నారన్నారు. మద్యపానం పూర్తిగా నిషేధిస్తామని ఏ రాష్ట్రంలో లేని మద్యాన్ని తమ సొంత పరిశ్రమల్లో తయారు చేయించి మద్యం సేవించే వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారన్నారు. సహజ వనరులైన ఇసుకను అక్రమంగా తరలిస్తూ కోట్ల రూపాయలను దోచుకుంటున్నారన్నారు. దేశ ప్రజలు గర్వించే నాయకుడు తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులునారా చంద్రబాబునాయుడు ఏ తప్పు చేయకపోయినా అక్రమంగా అరెస్ట్ చేసి 52 రోజుల పాటు రాజమండ్రి జైలులో పెట్టారని, 14 సంవత్సరాలు ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా సేవలు అందించిన మచ్చలేని నాయకున్ని అరెస్ట్ చేశారని దానికి ప్రతిఫలంగా రాష్ట్ర వ్యాప్తంగా ర్యాలీలు, నిరసనలు చేపట్టి చంద్రబాబును గుండెల్లో పెట్టుకుని పూజిస్తున్నారని తెలుసుకున్న వైసిపి నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెత్తుతున్నాయన్నారు. తాను 16నెలలు జైలులో వున్నానని ప్రతిపక్ష నాయకుడు కూడా జైలుకెళ్లినాడని ఎన్నికల సమయ ంలో ప్రచారం కోసం ఇలా ంటి అక్రమ కేసు లు పెడుతున్నారన్నారు. ప్రజల పక్షాన ప్రతిపక్ష నాయ కుడు గొంతు విప్పి మాట్లాడితే వారి పై అక్రమ కేసులు పెట్టి బెదిరింపులు జైలుకు పంప డం జరుగుతున్నాయని టిడిపి నాయకులు, కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఏ ఒక్కరిని వదిలే ప్రసక్తేలేదని 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయ మన్నారు. ముఖ్యవ ంత్రిగా చంద్రబాబునాయుడు మరో దఫా ఎన్నికై మనం దరి జీవి తాల్లో వెలుగులు నింపుతారన్నారు. ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికునిలా పనిచేస్తూ ప్రభుత్వం చేస్తున్న దౌర్జన్యాలు, దోపిడీలను అక్రమ కేసులు, పెంచిన విద్యుత్ చార్జీలు, బస్సు చార్జీలు, గ్యాస్, డీజిల్, పెట్రోల్, ఇసుక, ఇంటి పన్ను, నిత్యావసరసరుకుల పెరుగుదల గురించి ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, అంబికా లక్ష్మీనారాయణ, మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి, మాజీ ఎంఎల్‌సి బచ్చల పుల్లయ్య, జనసేనపార్టీ అధ్యక్షులు పత్తి చంద్రశేఖర్, బంగారు కృష్ణమూర్తి, సోమకోటి ఆదినారాయణ, ఒడిసి మాజీ జెడ్‌పిటిసి పిట్టా ఓబుల్‌రెడ్డి, ఒడిసి కన్వీనర్ జయచంద్ర, నిజాంవలి, అబ్బాస్, కొత్తచె రువు కన్వీనర్ శ్రీనివాసులు, అమడగూరు కన్వీనర్ గోపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి రమణ, మహిళా అధ్యక్షురాలు గాయత్రి, రైతు సంఘం అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌టి సెల్ అధికార ప్రతినిధి కాలేనాయక్, రామాంజి, నాయుడు, అంగడి అమర, బొట్టు సుధాకర్, రాజారెడ్డి, ఒంటూరు ఆదినా రాయణరెడ్డి, బోడెప్ప, కుమార్‌రెడ్డి, కృష్ణారెడ్డి, రాజు, భాస్కర్‌రెడ్డి, ప్రసాద్, రెడ్డప్ప, కృష్ణమూర్తి, రెడ్డప్ప, అంజప్ప, నారాయణ, శీనా, రవి, భాస్క ర్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, జనార్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకులు దేవర శ్యాంబాబునాయుడు, తిరుపాల్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె

# జిల్లాస్థాయిలో వినియోగదారులరక్షణ మండలి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

## - జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్

శ్రీసత్యసాయిజిల్లా, నవంబర్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లా స్థాయిలో వినియోగదారుల రక్షణ మండలి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఇందులో స్వచ్ఛంద సేవా సంస్థలు చురుకైన పాత్ర పోషించా లని శ్రీసత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్ పేర్కొన్నారు. పుట్టపర్తి కలెక్టరేట్‌లోని మినీ కాఫెన్సరెన్స్ హాలు నందు మంగళవారం వి నియోగదారుల రక్షణ చట్టం అమలుపై సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వినియోగదారుల రక్షణచట్టం అమలవుతున్న తీరుపై సంబ ంధిత శాఖల అధికారుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ, వినియోగదారుల రక్షణ చట్టం 1986 డిసెంబర్ 24న భారత రాష్ట్రపతి ఆమోదం పొంది అమలులోకి వచ్చిందని, అనంతరం ఇందులో లోటుపాట్లపై సమీక్షించి 2019 నందు కొత్త చట్టం తీసుకువచ్చి వినియోగదారులకు సాధ్యమైనంత వరకు సత్వరన్యాయం చేకూర్చే విధంగా అమలవుతోందన్నారు. ఈ చట్టంపై వినియోగదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ చట్టం ప్రధాన లక్ష్యం లోపభూయిష్టమైన వస్తువులు, అసంతృప్తికరమైన సేవలు, మోసపూరితమైన వాణిజ్యపద్ధతులు వంటి వివిధ రకాల దోపిడీలకు వ్యతిరేకంగా వినియోగదారులకు సమర్థవంతమైన భద్రతలు అందించడం ఈ చట్టం యొక్క ముఖ్యఉద్దేశ్యమన్నారు. వినియోగదారులు తప్పనిసరిగా బిల్లు లు పొందాలని, తద్వారా ప్రభుత్వానికి సక్రమంగా పన్నులు సక్రమంగా చెల్లిస్తాం ని, అంతేకాకుండా వినియోగదారుల కమీషన్‌లో ఫిర్యాదు చేయా లంటే బిల్లు తిరులేని సాక్ష్యంగా ఉంటుందన్నారు. వినియోగదారుల రక్షణ మండలిలోని స్వచ్ఛంధ సేవా సంస్థలుచురుకైన పాత్రవహిం చాలన్నారు. స్వచ్ఛంధ సేవా సంస్థల ప్రతినిధులు తమకు గుర్తింపుకార్డులు మంజూరు చేయాలని కోరగా, దీనిపై జిల్లా పౌర సరఫరాల అధికా రి ద్వారాచర్యలు చేపట్టిగు ర్తింపుకార్డులు మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి వంశీకృష్ణ, డిఎంహెచ్‌ఓ డా.ఎస్. వి. కృష్ణారెడ్డి, జిల్లా కొలతలు తూనిక శాఖ అధికారి గౌస్, ఫుడ్ సెఫ్టీశాఖ శ్రీధర్, రీజినల్ మేనేర్ ఆర్.టి.సి మధుసూధన్, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్‌ఖాన్, వినియోగదారుల రక్షణ మ ండలి సభ్యులు తాడిమర్రి వెంకటేష్, కదిరి గఫూర్, రామిరెడ్డి, భవ్య, పెనుకొండ వెంకటేష్, హిందూపురం నాగ జ్యోతి, పర